GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 20-11-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ం అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లు అందజేస్తాం

ం వేసవిలో తాగునీటి సంరక్షణపై దృష్టి పెడతాం

ం మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల సమస్యలను సరిదిద్ది సాగునీటి వనరులను సమర్థంగా వినియోగిస్తాం

ం సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ం రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి



క్రైమ్ మిర్రర్,హుజూర్ నగర్

అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లు అందజేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో హుజూర్నగర్ నియోజక వర్గ పరిధిలో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధి దారులకు పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చేయూత పింఛన్ల పథకం క్రింద అర్హులైన వృద్దులకు, వితంతువులకు, చేనేత కార్మికులకు, కల్లు గీతకార్మికులకు, ఒంటరి మహిళలకు, బీడికార్మికులకు, హెచ్.ఐ.వి. పైలేరియా, డయాలసిస్ మొదలగు వారికి నెలకు రూ. 2016/- చొప్పున మరియు వికలాంగులకు నెలకు రూ.4016/- చొప్పున హుజూర్ నగర్ నియజకవర్గంలో మొత్తం 43,113 మంది లబ్దిదారులకు నెల ఒక్కంటికి రూ.11కోట్ల 13 లక్షల రూపాయల చొప్పున ప్రతి ఆర్థిక సంవత్సరములో రూ. 133 కోట్ల 56 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుచున్నదని

మిగతా 2లో

నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

10 లీటర్ల నాటుసారా స్వాధీనం... వ్యక్తి పై కేసు నమోదు

నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు

ఎక్సైజ్ సీఐ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి



క్రైమ్ మిర్రర్,హుజూర్ నగర్ : నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హుజూర్ నగర్ ఎక్సైజ్ సీఐ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. గురువారం గరిడేపల్లి మండలం సీత్లా తండాలో నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. సీఐ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం గ్రామంలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో అక్రమ నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 300 లీటర్ల బెల్లం వాష్, నిల్వ ఉంచిన 10 లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు. నాటుసారా తయారీకి ఉపయోగిస్తున్న డిస్టిలేషన్ సెటప్‌లు, ఇతర పరికరాలను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నాటుసారా తయారీ, విక్రయం, వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాల ఆర్థిక పరిస్థితికి, సమాజ శాంతిభద్రతలకు కూడా హానికరం అని,అక్రమ నాటుసారా తయారీ లేదా విక్రయాల సమాచారం తెలిస్తే వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు .ప్రజల సహకారంతో ఆరోగ్యకరమైన, నాటుసారా రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ తనిఖీలో సిబ్బంది పుట్ట శ్రీను, ప్రభాకర్, గోపి రెడ్డి, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

మంత్రులు మన కులంలో పుట్టినంత 4 మాత్రాన మన భావజాలంతో ఉండరు

కులంలో పుట్టినంత మాత్రాన మన హక్కులు సాధించరు

హక్కుల కోసం మనమే పోరాడాలి: ముప్పారం ప్రకాశం

దళిత జర్నలిస్టులు తమ హక్కుల కోసం పోరాడి సాధించుకోవాలని పిలుపు

మీడియా రంగంలో దళిత జర్నలిస్టులకు సమాన అవకాశాలు కల్పించాలి

ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, వృత్తిపరమైన భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

సామాజిక హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. ముప్పారం ప్రకాశం

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట

మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

సంస్థాన్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన - మాజీమంత్రి





క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం: బిఆర్ఎస్ హయాంలోనే రైతులకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు కన్నీళ్లేమిగిలాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం విక్రయానికి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోళ్లలో ఎదురవుతున్న ఇబ్బందులను రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రైతులు తమ గోడును వివరిస్తూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రైతులకు న్యాయం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల కష్టాలు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఎదురవుతున్న సమస్యలు, కొనుగోలు కేంద్రంలో అవ సరమైన సౌకర్యాల కొరతపై రైతులు మాజీ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, రైతులకు అండగా నిలిచి అనేక కార్యక్రమాలు అమలు చేసిందని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవ డంలో విఫలమైందని విమర్శించారు. రైతుల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్నామని తెలిపారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అని రైతుల కష్టాలు కన్నీళ్లు తెలిసిన కేసీఆర్ పరిపాలనతోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, క్యామ మల్లేష్, నర్రి నరసింహ, జక్కిడి ధన్వంత రెడ్డి, రసాల వెంకటేష్, జక్కిడి యాదిరెడ్డి ఇంద్రసేనారెడ్డి, పానుగోతు తరుణ్ నాయక్ పాల్గొన్నారు.



హాలో రజక..... ఛలో సిద్దిపేట....

క్రైమ్ మిర్రర్,గద్వాల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజక ఫెడరేషన్ చైర్మన్‌ను నియమించడం శుభపరిణామం. ఇందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాం. అయితే, ఫెడరేషన్‌కు 1000 కోట్ల బడ్జెట్‌ను కేటాయించి, రజకుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కన్వీనర్ శాగంటి వెంకటేష్ కోరారు. గద్వాల్ జిల్లా కేంద్రంలోని శెరెల్లి వీధి రజక కమ్యూనిటీ హాల్లో జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటేష్, పేపర్ నర్సింహులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, రాష్ట్ర కన్వీనర్ శాగంటి వెంకటేష్, ఇటిక్యాల బండలయ్య హాజరయ్యారు. సిద్దిపేటలో డిసెంబర్ 12న నిర్వహించనున్న రాష్ట్ర 4వ మహాసభకు జోగులాంబ గద్వాల్ జిల్లా రజక కుల బంధువులు పార్టీలకు, సంఘాలకు అతీతంగా మహిళలు, వృత్తిదారులు, మేధావులు, కళాకారులు, ఉద్యోగస్తులు, ఉద్యమకారులు, యువత మరియు విద్యార్థులు ప్రతి ఒక్కరూ హాజరై మన సత్తా, ఐక్యతను చాటాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక పిలుపునిచ్చారు. మనకు రావాల్సిన సంక్షేమ పథకాలను, ఎస్సీ రిజర్వేషన్‌ను సాధించుకునే దిశగా ప్రభుత్వానికి సంకేతాలు పంపేలా 4వ మహాసభను విజయవంతం చేద్దామని ఆయన కోరారు. సమావేశానికి హాజరైన నాయకులు జిల్లా నాయకులు టీవీ షోరూం నర్సిములు ,అబ్బా రాములు,పెంటప్ప విష్ణు, చాకలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

సూర్యాపేట జిల్లాకు పాత పింఛన్లు 1,41,256 లబ్ధిదారులకు నెలకు రూ.35 కోట్ల 74 లక్షల రూపాయలు మరియు క్రొత్త పింఛన్లు 18,573 లబ్ధిదారులకు నెలకు రూ.4 కోట్ల 49 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుచున్నది. సూర్యాపేట జిల్లాకు మొత్తం పింఛన్లు 1,59,829 లబ్ధిదారులకు నెల ఒక్కంటికి రూ.40 కోట్ల 23 లక్షల రూపాయలు చొప్పున ప్రతి ఆర్థిక సంవత్సరములో రూ.482 కోట్ల 76 లక్షల రూపాయలు చెల్లించడం ద్వారా వారికి జీవనాధారము కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వము సహాయ సహకారాలు అందిస్తున్నదని మంత్రి అన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని 7 మండలాలకు చెందిన లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. అర్హత ఉండి పింఛన్లు రాకపోతే మరల దరఖాస్తు చేసుకుంటే పింఛన్ మంజూరు చేస్తామని తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబంలోని ప్రతి మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, హుజూర్నగర్ రామస్వామి గుట్ట వద్ద 2,160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయినదని ఇప్పటికే 1500 మంది లబ్ధిదారులను గుర్తించి వారిని అర్హులుగా చేర్చడం జరిగిందని, మిగిలిన వారు ఎవరైనా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకుంటే దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉంటే ఇండ్లు కేటాయిస్తామని, ఎవరైనా అన్హరులు ఉంటే తొలగించడం జరుగుతుందని డిసెంబర్ రెండో వారంలో లబ్ధిదారులకు పట్టాలు అందజేసి ప్రారంభించుకోవడం జరుగుతుందని, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు అందిస్తున్నామని, ఈ రోజు నుంచి మరో కొత్త పథకమునకు నాంది పలుకుతున్నామని రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో ఒకరిని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పరిధిలోకి తెస్తున్నామని, ఈ పథకంలో భాగంగా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు కలిగిన కుటుంబంలోని ఎంపిక చేసుకున్న లబ్ధిదారునికి జీవిత బీమా అందిస్తున్నామని ఈ కుటుంబ జీవిత బీమా పథకంలో లబ్ధిదారులు ఒక్క పైసా చెల్లించకుండా పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని ఈ పథకంలో భాగంగా బీమా చేయబడిన వ్యక్తి మరణించినచో 5 లక్షల రూపాయల అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి అన్నారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ జిల్లాలో అమలవుతున్న ఆసరా పెన్షన్లు, షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల వివరాలను చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పేరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ నరసింహ, దివ్యాంగుల కమిషన్ చైర్మన్ ముత్తి వీరయ్య, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ చైర్మన్ రాధిక అరుణ్ దేశ్ముఖ్, జిల్లా గ్రంథాలయం చైర్మన్ వంగవీటి రామారావు, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, డి ఆర్ డి ఓ పి డి సన్యాసయ్య, మహిళా సమక్ష సభ్యులు, ఆశా కార్యకర్తలు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

చిట్యాల క్రైమ్ మిర్రర్: మత్తు పదార్థాల వినియోగం, చెడు వ్యసనాల వల్ల కలిగే అనర్థాలు, వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ జీవితం, సమాజంపై వాటి ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గురువారం చిట్యాలలోని గ్రీన్ గ్రో పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా, శిశు సంక్షేమ, వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, మానసిక, కుటుంబ, సామాజిక సమస్యలను వివరించారు. బాధితులను గుర్తించడం, వారికి కౌన్సెలింగ్‌తో పాటు అవసరమైన సహాయ సేవలు అందించడం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంపై సూచనలు చేశారు.అలాగే పోషణ అభియాన్, బాలికలను రక్షించండి.. బాలికలను చదివించండి కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. మత్తు పదార్థాల నివారణకు ప్రభుత్వ శాఖల సమన్వయం, కుటుంబాల భాగస్వామ్యం, సామాజిక బాధ్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లావణ్య కుమారి, పాఠశాల కరస్పాండెంట్ వేణుగోపాల్ రెడ్డి, శ్రీహరి, భరత్ తేజ, సూపర్‌వైజర్ నాగమణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకొని, మహిళలు, బాలికలు, పిల్లల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



డిజెఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడిగా ముక్కగల్ల యాదన్న



ప్రధాన కార్యదర్శిగా వరిగుంతం శంకర్ నియామకం

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 19: దళిత జర్నలిస్టుల ఫోరం 11వ మహాసభల సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడిగా ముక్కగల్ల యాదన్నను, ప్రధాన కార్యదర్శిగా వరిగుంతం శంకర్‌ను నియమిస్తున్నట్లు దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్ ప్రకటించారు. తమపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతను అప్పగించిన డీజేఎఫ్ వ్యవస్థాపకులు కాశపోగు జాన్‌కు నూతన అధ్యక్షుడు ముక్కగల్ల యాదన్న, ప్రధాన కార్యదర్శి వరిగుంతం శంకర్ సామాజిక ఉద్యమాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలాంటి రాగద్వేషాలకు తావులేకుండా, వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా కేవలం దళిత జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన, ఐక్యత, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు. దళిత జర్నలిస్టుల ఫోరం నిర్మాణాన్ని బలోపేతం చేస్తూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

క్రైమ్ మిర్రర్,ఆమనగల్లు: భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను గురువారం ఆమనగల్లు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమగ్రత, సమైక్యత కోసం ఇందిరా గాంధీ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి ఆమె చేసిన సేవలు, చూపిన ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, సర్పంచ్ మండ్లి రాములు, సింగిల్ విండో డైరెక్టర్ కాలే మల్లయ్య, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, గాజుల లక్ష్మయ్య, పులికంటి మైసయ్య, పూసల సత్యం, మల్లేష్ నాయక్, సూదిని కొండల్ రెడ్డి, రహీం, వెంకటేష్, నరసింహ, శ్రీపాల్, ఎంగలి ప్రసాద్, అబ్దుల్ అలీమ్, పూసల పరమేష్, అపోలో శీను, పూసల వెంకటేష్, జంతుక అశోక్, నాజర్, దేవరశెట్టి మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మంత్రులు మన కులంలో పుట్టినంత మాత్రాన మన భావజాలంతో ఉండరు

- కులంలో పుట్టినంత మాత్రాన మన హక్కులు సాధించరు
- హక్కుల కోసం మనమే పోరాడాలి: ముప్పారం ప్రకాశం
- దళిత జర్నలిస్టులు తమ హక్కుల కోసం పోరాడి సాధించుకోవాలని పిలుపు
- మీడియా రంగంలో దళిత జర్నలిస్టులకు సమాన అవకాశాలు కల్పించాలి
- ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, వృత్తిపరమైన భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి
- సామాజిక హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. ముప్పారం ప్రకాశం

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 19: ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా పేరొందిన మీడియా రంగంలో దళిత జర్నలిస్టులకు సముచిత గుర్తింపు, ఆత్మగౌరవం, సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని సామాజిక హక్కుల సంఘం (సాహసం) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. ముప్పారం ప్రకాశం అన్నారు. దళిత జర్నలిస్టుల హక్కులు, సామాజిక న్యాయం, వృత్తిపరమైన భద్రత కోసం మీడియా సంస్థలు, ప్రభుత్వాలు, జర్నలిస్టు సంఘాలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో బుధవారం నిర్వహించిన దళిత జర్నలిస్టు ఫోరమ్ 11వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ‘మీడియా రంగంలో దళిత విలేకరుల ఆత్మగౌరవం -- సామాజిక న్యాయం -- సమాన అవకాశాలు’ అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ముప్పారం ప్రకాశం మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లడం, అవినీతిని వెలుగులోకి తేవడం, అణగారిన వర్గాల గొంతుకగా నిలవడం మీడియా ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. అయితే సమాజంలోని అన్ని వర్గాల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియా రంగంలోనే దళిత జర్నలిస్టుల సమస్యలకు తగిన ప్రాధాన్యత లభిస్తోందా? వారికి సమాన అవకాశాలు దక్కుతున్నాయా? అనే అంశాలను ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.

జర్నలిజం అనేది కేవలం మైక్ పట్టుకోవడం, కెమెరా ముందు నిలబడటం లేదా వార్తలు రాయడం మాత్రమే కాదని, ప్రజల మధ్య నిరంతరం తిరుగుతూ ఎండా వానలను లెక్కచేయకుండా పనిచేసే బాధ్యతాయుతమైన వృత్తి అని వివరించారు. ఈ రంగంలో దళిత జర్నలిస్టులు కూడా ఎంతో శ్రమిస్తున్నప్పటికీ కొన్ని సందర్భాల్లో కుల వివక్ష, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక అసమానతలు, అవకాశాల కొరత వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ప్రతిభను కులం ఆధారంగా కాకుండా వృత్తి నిబద్ధత, అనుభవం, నైపుణ్యం ఆధారంగా గుర్తించాలని సూచించారు.

మీడియా సంస్థల్లో వార్తల సేకరణ విభాగంతో పాటు సంపాదకీయ విభాగాలు, ఉన్నతస్థాయి నిర్వహణ, నిర్ణయాత్మక బాధ్యతల్లోనూ అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం ఉండాలని అన్నారు. దళిత జర్నలిస్టులు కేవలం క్షేత్రస్థాయికే పరిమితం కాకుండా సంపాదకులు, బ్యూరో చీఫ్‌లు, ఇతర ఉన్నత బాధ్యతలను నిర్వహించే స్థాయికి ఎదిగే అవకాశాలు కల్పించాలన్నారు. ఇది ఎవరికీ వ్యతిరేకమైన డిమాండ్ కాదని, సమాన అవకాశాల కోసం చేస్తున్న విజ్ఞప్తి మాత్రమేనని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగంలోని 14, 15, 16, 17 అధికరణలు సమానత్వం, వివక్ష నిషేధం, సమాన అవకాశాలు, అంటరానితనం నిర్మూలన వంటి గొప్ప విలువలను చాటుతున్నాయని గుర్తుచేశారు. రాజ్యాంగ స్ఫూర్తి మీడియా సంస్థల్లోనూ ప్రతిబింబించాలని, జర్నలిస్టులు తమ కులం లేదా సామాజిక నేపథ్యం కారణంగా అవమానాలకు, వివక్షకు గురయ్యే పరిస్థితులు ఉండకూడదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న విలేకరుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. తాగునీరు, రహదారులు, రైతుల సమస్యలు, పింఛన్లు, ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితులు వంటి ప్రజా సమస్యలను ముందుగా వెలుగులోకి తీసుకువచ్చేది స్థానిక విలేకరులేనని తెలిపారు. అయినప్పటికీ చాలామంది జర్నలిస్టులకు సరైన పారితోషికం, ప్రయాణ భత్యం, ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు అందడం లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్న మీడియా సంస్థల్లో పనిచేసే దళిత విలేకరుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. డిజిటల్ మీడియా విస్తరణతో దళిత యువ జర్నలిస్టులకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని, అయితే సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక వనరులు, ఆన్‌లైన్ వేధింపులు, తప్పుడు వార్తలు వంటి సవాళ్లు కూడా ఉన్నాయని వివరించారు. డిజిటల్ జర్నలిజం, వీడియో ఎడిటింగ్, వార్తా విశ్లేషణ, చట్టపరమైన అవగాహన వంటి అంశాల్లో యువ జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ అందించాలని సూచించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ ఆయన మూకనాయక్, బహిష్కృత భారత్ వంటి పత్రికల ద్వారా అణగారిన వర్గాల సమస్యలకు గొంతుకగా నిలిచారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో నేటి దళిత జర్నలిస్టులు సమాజంలోని పేదలు, కార్మికులు, రైతులు, మహిళలు, అణగారిన వర్గాల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. దళిత జర్నలిస్టుల ఐక్యత, హక్కుల పరిరక్షణ, ఆర్థిక భద్రత, విద్యా, శిక్షణ అవకాశాలు, ఉన్నతస్థాయి ప్రాతినిధ్యం, సంక్షేమ వేదిక ఏర్పాటు, యువ జర్నలిస్టులకు అవార్డులు, ఫెలోషిప్‌లు అందించడం వంటి అంశాలపై కార్యాచరణ రూపొందించాలని సూచించారు. కుల వివక్ష, వృత్తిపరమైన వేధింపులు, అన్యాయమైన తొలగింపులు ఎదురైనప్పుడు ఫిర్యాదు చేసేందుకు సమర్థవంతమైన వ్యవస్థ ఉండాలని కోరారు. మీడియా యాజమాన్యాలు ప్రతి జర్నలిస్టును సమాన గౌరవంతో చూడాలని, ప్రభుత్వాలు జర్నలిస్టుల వృత్తిపరమైన భద్రత, సంక్షేమం, శిక్షణ కోసం సమగ్ర విధానాలు రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. దళిత జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడటం ఇతర సామాజిక వర్గాలకు వ్యతిరేకం కాదని, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, ప్రతిభకు తగిన గుర్తింపు, కష్టానికి తగిన గౌరవం కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. మనకు కావాల్సింది దయ కాదు.. హక్కులు! జాలి కాదు.. సమాన అవకాశాలు! తాత్కాలిక గుర్తింపు కాదు.. శాశ్వత గౌరవం! అనే నినాదంతో మీడియా రంగంలో కుల వివక్షకు తావులేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని డా. ముప్పారం ప్రకాశం పిలుపునిచ్చారు. దళిత జర్నలిస్టుల కలానికి గౌరవం, గొంతుకకు స్వేచ్ఛ, ప్రతిభకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

దళిత జర్నలిస్టుల ఫోరం మహాసభలను గత నెలలో నిర్వహించేందుకు ప్రయత్నించగా రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహా, వివేక్ సమయం కేటాయించకపోవడంతో ఒకసారి వాయిదా వేసుకోవాల్సి వచ్చిందని ముప్పారం ప్రకాశం గుర్తుచేశారు. ఈసారి కూడా మహాసభలను వాయిదా వేస్తారా అని నిర్వాహకులను తాను ప్రశ్నించినట్లు తెలిపారు. స్థానిక మంత్రి, ఇన్‌చార్జి మంత్రి ప్రస్తావన తీసుకొస్తూ.. వారు మన కులంలో పుట్టినంత మాత్రాన మన భావజాలంతో పనిచేస్తారని భావించకూడదని వ్యాఖ్యానించారు. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురుచూడకుండా దళిత జర్నలిస్టులు ఐక్యంగా పోరాటాలు చేసి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముప్పారం ప్రకాశం చేసిన వ్యాఖ్యలు సభలో చర్చనీయాంశంగా మారాయి.



గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

క్రైమ్ మిర్రర్,మంగపేట: మండల పరిధిలోని మల్లూరు గ్రామంలో గుడుంబా తయారీ స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున ఈ తనిఖీలు చేపట్టారు. మల్లూరు గ్రామంలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో గుడుంబా తయారు చేస్తున్న స్థావరాలపై పోలీసులు దాడి చేసి సరుకును స్వాధీనం చేసుకున్నారు.మంగపేట ఎస్సై మధుకర్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.ఈ దాడుల్లో 20 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోగ,250 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి తయారీ సామగ్రిని సీజ్ చేసి గుడుంబా తయారీదారులపై కేసు నమోదు చేశారు.చట్టవిరుద్ధమైన మద్యం తయారీ మరియు విక్రయాలపై కఠినంగా వ్యవహరిస్తామని ఎస్సై స్పష్టం చేశారు.



పోలీస్ శాఖ చర్యలు

ఈ సందర్భంగా ఎస్సై మధుకర్ మాట్లాడుతూ గామీణ ప్రాంతాల్లో చట్టవిరుద్ధంగా మద్యం తయారు చేయడం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని,శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గ్రామాల్లో ఇటువంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ క్రమం తప్పకుండా దాడులు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపడుతూ అక్రమ మద్యం తయారీదారులపై నిఘా ఉంటుందని అన్నారు.మండలంలో అక్రమ మద్యం రవాణా లేదా తయారీకి సంబంధించి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.మండల పరిధిలో గుడుంబా తయారీని పూర్తిగా అరికట్టే వరకు ఇటువంటి దాడులు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేస్తూ పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇందిరమ్మ ఆశయాలే కాంగ్రెస్‌కు దిక్సూచి!

గుండాల కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-భారత రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన ఉక్కు మహిళ, మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను గుండాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆమె జయంతిని వేడుకగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్త మాట్లాడుతూ.. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఆమె ధైర్యసాహసాలు, దృఢమైన నాయకత్వం, ప్రజా సంక్షేమం పట్ల చూపిన నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ముఖ్యంగా పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె తీసుకున్న నిర్ణయాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ కేవలం ప్రధానమంత్రిగానే కాకుండా దేశ రాజకీయాలకు దిశానిర్దేశం చేసిన గొప్ప నాయకురాలిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు. ఆమె ఆశయాలు, ఆలోచనలు, ప్రజాసేవా స్ఫూర్తిని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర త్యాగాలు, పోరాటాలు, ప్రజాసేవతో ముడిపడి ఉందని, ఆ వారసత్వాన్ని కాపాడుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని సూచించారు. నాయకుల ప్రసంగాలతో పాటు ఇందిరాగాంధీకి నివాళులర్పించిన ఈ కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవా లక్ష్యాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే సంకల్పాన్ని నాయకులు ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, ఉపసర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్, ఎండీ షర్ఫుద్దీన్, వెంకన్న, ప్రశాంత్, మోహ, చిందం ప్రకాష్, ఆవుల శీను తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టౌన్ ప్లానింగ్ పనులపై సిఎంసీ కమిషనర్ సమీక్ష...

క్రైమ్ మిర్రర్ సైబరాబాద్: సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ) కమిషనర్ టౌన్ ప్లానింగ్ విభాగం పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్లు, చీఫ్ సిటీ ప్లానర్, డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ భూసేకరణ, బిల్డ్ నౌ దరఖాస్తులు, ప్రజా ఫిర్యాదులు, ఎల్ ఆర్ ఎస్ , కొనసాగుతున్న పనులు, కోర్టు కేసుల పురోగతిని సమీక్షించారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, ప్రజా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని, విభాగాల మధ్య సమన్వయం పెంచాలని అధికారులను ఆదేశించారు. అన్ని పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు.





ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్, ఉపసర్పంచ్



క్రైమ్ మిర్రర్, ఆమనగల్లు (మాడ్గుల): మాడ్గుల మండలం గిరికొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సర్పంచ్ ఇట్టే భాగ్యమ్మ, ఉపసర్పంచ్ ఎండీ ఖదీర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చలి తీవ్రత దృష్ట్యా ఉదయం వేళల్లో కూలీలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, కొలతల ప్రకారం గిట్టుబాటు వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్యకు సూచించారు. పని ప్రదేశాల్లో తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

నివాసాల మధ్యలో ఉన్న జియో జనరేటర్‌ను తొలగించాలి:



క్రైమ్ మిర్రర్,ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు శంకర్రావు కాలనీలో నివాసాల మధ్య ఏర్పాటు చేసిన జియో నెట్‌వర్క్ జనరేటర్‌ను తొలగించాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, ఇళ్ల మధ్యలో జియో నెట్‌వర్క్ వారు జనరేటర్ ఏర్పాటు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జనరేటర్ నుంచి వచ్చే భారీ శబ్దం, పొగ నేరుగా ఇళ్లలోకి వస్తుండటంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వాపోయారు. అధికారులు తక్షణమే స్పందించి నివాసాల మధ్య ఉన్న జనరేటర్‌ను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

అగ్నిప్రమాద బాధితులకు బిఆర్ఎస్ సాయం

క్రైమ్ మిర్రర్,మంగపేట: మండలంలోని రమణక్కపేటలో గ్రామంలో అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుడు బాడిశ నాగ రమేష్ ఆర్థిక సాయం అందించారు.ఇందారపు గోవర్ధన్ కు చెందిన ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో కుటుంబం నిరాశ్రయమైంది.గురువారం నాగ రమేష్ బాధితులను పరామర్శించి 25 కేజీల బియ్యం, వంట సామగ్రి, దుప్పట్లు అందజేశారు. అలాగే రూ.4,000 నగదును ఆర్థిక సాయంగా అందజేశారు.ప్రభుత్వం బాధితులకు ఇందిరమ్మ ఇల్లు తక్షణమే మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మహిళా నాయకురాలు మాజీ ఎంపీటీసీ కొమరం ధనలక్ష్మి,మాజీ వైస్ ఎంపిపి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమరం రామ్మూర్తి,మండల యూత్ అధ్యక్షుడు గుమ్ముల వీరస్వామి,మండల నాయకులు పాల్గొన్నారు





‘ఇందిరమ్మ జీవిత బీమా’ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్

క్రైమ్ మిర్రర్,ఆమనగల్లు: ఆపద కాలంలో పేద కుటుంబాలు ఆర్థికంగా చితికిపోకుండా అండగా నిలవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని’ ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ పిలుపునిచ్చారు. గురువారం ఆమనగల్లు పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణ రెడ్డి సారథ్యంలో ప్రతి కార్యకర్త, అభిమాని ఈ పథకం అమలులో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామాలు, మున్సిపాలిటీ వార్డుల్లోకి వచ్చే అధికారులకు సహకరిస్తూ, అర్హులైన ప్రతి లబ్ధిదారుడు బీమా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, శివలింగం, కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్, సీనియర్ నాయకులు ఖలీల్, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు పూసల సత్యం, రుక్మిణి, నాయకులు మల్లేష్ నాయక్, మహేష్, వెంకటేష్, నాజర్, శ్రీను, కండె సాయి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

వెల్దండలో ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(వెల్దండ): వెల్దండ మండల కేంద్రంలో గురువారం భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. దేశ ప్రగతి, పేదల సంక్షేమం కోసం ఇందిరాగాంధీ అనేక సంస్కరణలు చేపట్టారని అన్నారు. ఉక్కు మహిళగా ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ఖ్యాతిని చాటిన ఆమె ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సింగిల్ విండో చైర్మన్ యెన్నం భూపతి రెడ్డి మాట్లాడుతూ.. బ్యాంకుల జాతీయకరణ, హరిత విప్లవం, గరీబీ హఠావో నినాదం ద్వారా ఇందిరాగాంధీ కోట్లాది మంది ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఆమె చేసిన సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరికిషన్ నాయక్, సర్పంచులు సంగీత, శేఖర్ రెడ్డి, గన్యా నాయక్, ఉపసర్పంచ్ బస్నమోని శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ కొయ్యల పుల్లయ్య, సీనియర్ నాయకులు క్యాసరపు వెంకటయ్య, కృష్ణ ముదిరాజ్, ఎండీ రషీద్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎండీ హమీద్, తిరుపతి రెడ్డి, రంగనాథం, భరత్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, కిష్టల్, వెంకటేష్, శ్రీనివాస్, కొండయ్య, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య, తిరుపతి, గజిని శ్రీను, ఈదులపల్లి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, కూన వెంకటయ్య తదితరులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో రాజకీయాలకు చెక్ పెట్టాలి

- గ్రామసభల ద్వారానే అర్హులైన నిరుపేదల ఎంపిక జరగాలి
- పైరవీలకు తావులేకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారులను గుర్తించాలి
- ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాగరాజ్ మాదిగ



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు నిజమైన అర్హులకు అందినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుంది. ముఖ్యంగా నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కేటాయింపుల్లో ఎలాంటి అక్రమాలకు, రాజకీయ జోక్యాలకు, పైరవీలకు తావులేకుండా పారదర్శక విధానాన్ని అనుసరించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలోనే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరుతూ మహాదేవపూర్ మండల ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.

అర్హులకే ప్రాధాన్యత కల్పించాలి..

ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి జిల్లెల నాగరాజ్ మాదిగ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కోరారు. నిజంగా ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలు, ఆర్థికంగా వెనుకబడిన వారు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, దళితులు, గిరిజనులు, ఇతర బడుగు బలహీన వర్గాలను గుర్తించి వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలని స్పష్టం చేశారు. రాజకీయ పలుకుబడి, వ్యక్తిగత పరిచయాలు, పైరవీల ఆధారంగా కాకుండా అర్హత, ఆర్థిక స్థితిగతుల ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు.

గ్రామసభలే ఎంపికకు ప్రామాణికం కావాలి..

పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు తెలియకుండా రహస్యంగా జాబితాలు రూపొందించడం వల్ల నిజమైన అర్హులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల గ్రామసభల్లో అర్హుల వివరాలను పరిశీలించి, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

అభ్యంతరాలకు అవకాశం.. క్షేత్రస్థాయిలో విచారణ తప్పనిసరి..

ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను సంబంధిత గ్రామపంచాయతీ నోటీసు బోర్డుపై బహిరంగంగా ప్రదర్శించాలని సూచించారు. జాబితాలో అనర్హుల పేర్లు ఉన్నట్లయితే గ్రామ ప్రజలు అభ్యంతరాలు తెలియజేసేందుకు తగిన సమయం ఇవ్వాలని కోరారు. వచ్చిన అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అధికారుల విచారణ అనంతరం అర్హత కలిగిన వారికే తుది జాబితాలో చోటు కల్పించాలని తెలిపారు. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి..

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఒక్క నిజమైన నిరుపేద కుటుంబానికి కూడా అన్యాయం జరగకూడదని, అదే సమయంలో అనర్హులకు ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి చేకూరకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఈ మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి పారదర్శక ఎంపిక ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారిని వినతిపత్రం ద్వారా కోరినట్లు జిల్లెల నాగరాజ్ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి లింగాల నిఖిల్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు ఆత్కూరు సారయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆయిళ్ల సమ్మయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత మానవాళికి దిక్సూచి : తల్లోజు ఆచారి



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: భగవద్గీత మానవాళికి శాంతి, సహనం, మానవతా విలువలు, జీవన విధానాన్ని బోధిస్తూ సరైన మార్గంలో నడిపించే దిక్సూచి అని బీజేపీ మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న భగవద్గీత పోటీల్లో నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు వశీకర్, వేదసాయి, సాహుతేజ్, ప్రకృతితో పాటు భగవద్గీత గురువులు సుకన్య, కూనస్వప్న, వసుంధరలను కల్వకుర్తిలోని శ్రీవేంకటేశ్వర ఆలయంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ... చిన్న వయసులోనే భగవద్గీత శ్లోకాలను కంఠస్థం చేసి, మంచి ఉచ్చారణతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం కల్వకుర్తికి గర్వకారణమన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వారిని తీర్చిదిద్దుతున్న గురువులను అభినందించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరి జీవితంలో మార్పు తీసుకొస్తుందని, విద్యార్థులు చిన్నతనం నుంచే ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొగిలి దుర్గాప్రసాద్, బోడ నరసింహ, సూర్య కృష్ణగౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, సురేందర్ గౌడ్, గన్నోజు బాబిదేవ్, కౌన్సిలర్లు శ్రీరాములు, రామకృష్ణ, వంశీ నాయక్, దేవర్ల మహేష్, శివరాం, రాఘవేందర్ గౌడ్, రాము తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల నారాయణ పాఠశాలలో ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు ప్రారంభం

విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, నాయకత్వ లక్షణాల పెంపునకు ప్రత్యేక వేదిక



మంచిర్యాల జిల్లా నవంబర్ 19 క్రైమ్ మిర్రర్: విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడా స్ఫూర్తిని, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలనే లక్ష్యంతో మంచిర్యాల నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన నారాయణ ప్రీమియర్ లీగ్ కిడ్స్ క్రీడా సంబరాలు అత్యంత వైభవంగా ప్రారంభించారు.స్థానిక నారాయణ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి, డీన్ వెంకటస్వామి, ఈ-చాంప్స్ విపి సంధ్య, ఈ-కిడ్స్ విపి స్రవంతి, ఏజీఎం ఎనలిస్ట్ రాజేందర్, ఏఓ శ్రీనివాస్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ అలరించాయి.ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం చైతన్య రావు మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. నారాయణ విద్యాసంస్థలు విద్యాబోధనతో పాటు సహ పాఠ్యాంశాలు, క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యతనిస్తాయని తెలిపారు. నారాయణ ప్రీమియర్ లీగ్ ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభ వెలుగులోకి వస్తుందని, వారిలో జట్టుగా పనిచేసే తత్వం, క్రమశిక్షణ, పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు.ఈ టోర్నమెంట్‌లో వివిధ జట్లుగా ఏర్పడిన విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు.తమ జట్లకు మద్దతుగా తోటి విద్యార్థులు కేరింతలు, చప్పట్లతో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ పాఠశాల ప్రాంగణంలో సందడి చేశారని అన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా సంబరాలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి...

శేరిలింగంపల్లిలో ఘన నివాళులు....



క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి : భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. మాదాపూర్ డివిజన్ శిల్పారామం ఎదురుగా ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, మియాపూర్ కాంగ్రెస్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ సమగ్రత, ప్రజాసంక్షేమం పట్ల అచంచల నిబద్ధతతో ఇందిరా గాంధీ చరిత్రలో చెరగని ముద్ర వేశారన్నారు. బంగ్లాదేశ్ విమోచన, బ్యాంకుల జాతీయీకరణ, పేదల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, సయ్యద్ గౌస్, వీరేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, నరేందర్ గౌడ్, నర్సింగ్ రావు, భరత్ గౌడ్ తదితర నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : శంకర్‌పల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) కార్యాలయంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె దేశానికి చేసిన సేవలు, దేశాభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలు, ప్రజాసేవలో చూపిన నిబద్ధతను నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి ఏఎంసీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్ , శంకర్పల్లి పిఎ సిఎస్ చైర్మన్ , శంకర్పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకటరెడ్డి ,వైస్ చైర్మన్ పార్థి బాలకృష్ణ ,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మడపతి చంద్రమౌళి,మొకిల పి ఏ సి ఎస్ చైర్మన్ గౌండ్రా సత్యం,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, డైరెక్టర్లు, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మున్సిపల్, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు భాస్కర్ రెడ్డి ,రఘునందన్ రెడ్డి, కాడి గారి రాజశేఖర్ రెడ్డి,రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా

జెపల్లిలో దూళ్ళ సంధ్యకు రూ.23 వేల చెక్కు అందజేత



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (చారకొండ): చారకొండ మండలం జెపల్లి గ్రామానికి చెందిన దొడ్లపల్లి దూళ్ళ సంధ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.23 వేల చెక్కును కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామ ప్రజాప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని తెలిపారు. ఆపద సమయంలో అందుతున్న ఈ ఆర్థిక సాయం బాధిత కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. చెక్కు మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెపల్లి సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్, వార్డు సభ్యులు వరికుప్పల నరేష్, మాజీ ఉపసర్పంచ్ మాధవరెడ్డి, గొడ్డెటి సత్యం, వరికుప్పల తిరుపతయ్య, కాటిక దిలీప్, మినుగుల అల్లాజీ, కుంచపు అల్లాజీ, గంటికోట రాములు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ): వెల్దండ మండల కేంద్రంలోని 1వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం భూమిపూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ యెన్నం భూపతిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. గ్రామంలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరికిషన్ నాయక్, కుందారం తండా సర్పంచ్ ఘన్య నాయక్, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ కొయ్యల పుల్లయ్య, నాయకులు క్యాసరపు వెంకటయ్య, హమీద్, కృష్ణ ముదిరాజ్, ఎండీ రషీద్, మల్లీశ్వరి రంగనాథం, కొండయ్య, కిష్టల్, శ్రీనివాస్, రమేష్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య, బొక్కల శ్రీనివాస్, వెంకటేష్, భరత్ గౌడ్, గజిని శ్రీను, ఈదులపల్లి శ్రీను, రాజు, నాగరాజు, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.





సివిల్ సప్లై కమిషనర్‌ను కలిసిన గోలి శ్రీనివాస్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: హైదరాబాద్‌లోని సివిల్ సప్లై కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గురువారం సివిల్ సప్లై కమిషనర్ వై. నాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులతో కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా అభినందనలు తెలిపారు. కమిషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా కర్నాటి దంపతుల అభినందన సభ



ఘనంగా సన్మానించిన పాల్వాయి స్రవంతి రెడ్డి

నల్లగొండ, అక్టోబర్ 19: నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, న్యూఢిల్లీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌గా ఎన్నికైన కర్నాటి వజ్రమ్మ--వెంకటేశం దంపతులకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్నాటి వజ్రమ్మ--వెంకటేశం దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారగోని అంజయ్య గౌడ్, మేకల శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి వెంకట్ రెడ్డి, గజ్జెల బాలరాజు, మార్తా మోహన్ రెడ్డి, జిట్టగోని మల్లేష్ యాదవ్, సురిగి లింగస్వామి, బోయపల్లి లింగయ్య, శ్యామ్, చింటూ, శ్రవణ్, కుమార్, రమేష్ తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



చిట్యాల క్రైమ్ మిర్రర్: భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలను చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీత రమేష్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆమె ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు నాగిళ్ల సుధాకర్, గాలి యాదమ్మ లింగయ్య, కోనేటి ఎల్లయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, ఏర్పుల పరమేష్, బొబ్బలి సందీప్ రాంరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, జిల్లా అధికార ప్రతినిధి పోకల దేవదాస్, టౌన్ అధ్యక్షుడు ఎద్దులపురి కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ జయరాపు శివ, బెల్లి సత్తయ్య, ఎస్కే ఇబ్రహీం, కళ్లెం నరసింహ,దాసరి నరసింహ,కోనేటి కృష్ణ,రుద్రారపు లింగయ్య, శ్రీకాంతాచారి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

సంస్థాన్ లో ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు



క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దుల మురళి యాదవ్ ఆధ్వర్యంలో భారతరత్న ఇందిరా గాంధీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం కోసం హరిజన, గిరిజనులకు వెనుకబడ్డ కులాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఇందిరా గాంధీకి దక్కింది అన్నారు. భూసంస్కరణలు తీసుకొచ్చి భూములను పేదలకు పంచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనిని చెప్పారు. రాజభరణాల రద్దు బ్యాంకులు జాతీయకరణ చేసిన ఘనత ఇందిరమ్మ దేనాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మశీదుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు బద్దుల మురళి యాదవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డైరెక్టర్ మెగావత్ రెడ్యా నాయక్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, బీసీ సెల్ మండల అధ్యక్షులు రత్తపల్లి యాదయ్య, వెంకంబావి తండా సర్పంచ్ పానుగోతు వసంత బాలు నాయక్, మునుగోడు మైనార్టీ సెల్ నాయకులు ఎండి రహీం షరీఫ్, కాంగ్రెస్ నాయకులు గుత్తా శేఖర్ రెడ్డి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల లింగస్వామి, సహాయ కార్యదర్శి రేవనపల్లి గోపాల్, మాజీ వార్డ్ మెంబర్ ఉప్పరగొని యాదయ్య, మహేశ్వరం విగ్నేశ్వర్ , బద్దుల యాదగిరి యాదవ్ ,రాస మల్ల వీరస్వామి, గట్టు గోపాలు, బోయిని శంకరయ్య ,గునిగంటి రాజు గౌడ్, రాపర్తి బుచ్చయ్య, చిలువేరు యాదయ్య, పాశం ధర్మయ్య, పల్లె ఆనంద్ ,బానోత్ కిరణ్ నాయక్, వడ్డేపల్లి ప్రసాద్ ,కడారి శంకర్ యాదవ్, రసమల్ల గాలయ్య ఉప్పరగొని చిన యాదయ్య, దేవరకొండ పిచ్చయ్య ,వినుకొండ కృష్ణయ్య, ఎర్రోళ్ల ముత్తయ్య, ఎర్రోళ్ల కంచయ్య, మందుగుల రామ్మూర్తి ,మెట్టు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పడిపూజ.. ఆలయ నిర్మాణానికి రూ.2.51 లక్షల విరాళం!



కరీంనగర్ ప్రతినిధి వనపర్తి: వనపర్తి జిల్లా కొత్తకోట మండలం చర్లపల్లి గ్రామంలో అయ్యప్ప నామస్మరణ మారుమోగింది. గ్రామానికి చెందిన అయ్యగారి రఘునాథ్ రెడ్డి గురుస్వామి అయ్యప్ప దీక్ష స్వీకరించిన సందర్భంగా బుధవారం రాత్రి గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారికి నిర్వహించిన అభిషేక కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకొని ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి నిర్వాహకులతో పాటు చర్లపల్లి గ్రామ సర్పంచ్ సూదిరెడ్డి శోభారాణి శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పీజే బాబు తదితర ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి సీనియర్ గురుస్వాములైన యరుమలి శ్రీనివాసులు , కవిందర్ రెడ్డి, ధూపం నాగరాజు , ఉమామహేశ్వర రెడ్డి, మోహన్ రెడ్డి, మద్దిగట్ల బాలకృష్ణారెడ్డి , శ్యాం సుందర్ గౌడ్ తదితర గురుస్వాములను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అయ్యప్ప సేవాసమితి భజన బృందం రఘుచారి , రవి రెడ్డి గార్ల గానామృతం భక్తులను మైమరపింపచేశాయి కొత్తకోట పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప క్షేత్ర ఆలయ నిర్మాణానికి శ్రీమతి ఉ శ్రీ అయ్యగారి యాదమ్మ రాం రెడ్డి దంపతుల చేతుల మీదుగా వారి కుమారుడు శ్రీమతి ఉ శ్రీ అయ్యగారి సుస్మిత రఘునాథ్ రెడ్డి దంపతులు రూ.2,51,116 విరాళాన్ని ప్రకటించి, అయ్యప్ప సేవా సమితి నిర్వాహకులైన జోషి గోపాలకృష్ణ గురుస్వామి, దూపం నాగరాజు, కవీందర్ రెడ్డి , పొగాకు అనిల్ కుమార్ , సత్యం సాగర్ గర్లకు అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి నిర్వాహకులు అయ్యగారి రఘునాథ్ రెడ్డి, సుస్మిత దంపతులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. భక్తి భావంతో పాటు ఆలయ నిర్మాణం, అన్నదాన కార్యక్రమాలకు దాతృత్వాన్ని చాటుకున్న రఘునాథ్ రెడ్డి దంపతులను పలువురు అభినందించారు. కార్యక్రమం లో అర్చకులు రవికాంత్ , అనీల్ , శ్రీకాంత్ మరియు అయ్యప్ప స్వాములు జైపాల్ రెడ్డి ,రవి గౌడ్,లచ్చ గౌడ్,యాదిరెడ్డి.రాజశేఖర్, వేముల సంతోష్ గురు స్వాములు పాల్గొన్నారు.

స్కోప్ ఎన్జీవో, షి టీం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన

క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ దివ్యాంగుల వయో వృద్ధులు సంక్షేమ శాఖ ఉ జస్ట్ రైట్స్. స్కోప్ ఎన్జీవో ఉ షి టీం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, బాల వివాహాలపై, ట్రాఫికింగ్, చైల్డ్ లేబర్, ఫోక్సో చట్టం, డ్రగ్స్, సైబర్ నేరాలపై, హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి వివరించడం జరిగింది. అలాగే నిరంతరం అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని ప్రతి బాలికకు సమాన అవకాశాలు,సురక్షిత వాతావరణం కల్పించడానికి సమాజం మొత్తం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల, ఉపాధ్యాయులు తో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. టోల్ ఫ్రీ నెంబర్ వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్ (హబ్) భార్గవి, హై స్కూల్ హెచ్ఎం కే ఉదయ,ఉపాధ్యాయుల బృందం,షీ టీం నుండి పి శ్రీను మహమ్మద్ అబ్దుల్ అనీఫ్ అహ్మద్, స్కోప్ మండల కోఆర్డినేటర్ బి నరసింహ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



మునుగోడు ప్రజలకు అందుబాటులో లేని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ?

ఎంపీ కనిపించడం లేదంటూ చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్



క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలో కనిపించడం లేదంటూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్ ఫిర్యాదు చేశారు. అనంతరం స్థానికంగా ఉన్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. మునుగోడు నియోజకవర్గ ప్రజల ఓట్లతో ఎంపీగా గెలుపొందిన చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎన్నికల్లో గెలిచినప్పటి నుంచి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని విమర్శించారు. హైదరాబాద్, ఢిల్లీ రాజకీయాలకే పరిమితమవుతూ మునుగోడు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. చౌటుప్పల్‌లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభానికి నోచుకోకపోవడం, రాచకొండ సాగునీటి పథకం, శివన్నగూడెం ప్రాజెక్టు, దండి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల్లో జాప్యం, జాతీయ రహదారి పనులు నత్తనడకన సాగడం వంటి సమస్యలపై ఎంపీ చొరవ చూపాలని కోరారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులతో మాట్లాడాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓట్లతో గెలిచిన ఎంపీ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, మునుగోడు నియోజకవర్గానికి తరచూ వచ్చి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకొచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సుర్వి యాదయ్య గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర యువజన సంఘం నాయకుడు ఉప్పు కృష్ణ, బీఆర్ఎస్ మండల నాయకుడు బాతరాజు యాదగిరి, సుర్వి లింగస్వామి, శేఖర్ గౌడ్, పాలకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో ముగ్గురికి జైలు శిక్ష

ప్రధాన నిందితుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష.. మరో ఇద్దరికి ఐదేళ్ల జైలు

బాధితురాలికి రూ.50 వేల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశం



ఎల్బీనగర్ నవంబర్ 19 (క్రైమ్ మిర్రర్): బాలికను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం చేసుకుని, మాయమాటలతో నమ్మించి వేధింపులకు పాల్పడిన పోక్సో కేసులో ముగ్గురు నిందితులకు రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్‌లోని ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. ప్రధాన నిందితుడు ఏ1) పోలేపాక అరుణ్‌పాల్‌కు ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.12,500 జరిమానా విధించగా, మరో ఇద్దరు నిందితులు ఏ2) మంధా పవన్ కళ్యాణ్, ఏ3) కటుకూరి అన్వేష్‌లకు ఐదేళ్ల చొప్పున కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.3 వేల జరిమానా విధించింది. బాధిత బాలికకు రూ.50 వేల పరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది.మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చైతన్య పురి పోలీస్ స్టేషన్‌లో 2023 ఏప్రిల్ 6న ఈ కేసు నమోదైంది పోలీసుల వివరాల ప్రకారం అప్పట్లో ఏడో తరగతి చదువుతున్న సుమారు 13 ఏళ్ల బాలికకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అరుణ్ అనే వ్యక్తి పరిచ యమయ్యాడు. 2023 ఏప్రిల్ 6న అరుణ్ తన స్నేహితులైన పవన్ కళ్యాణ్, అన్వేష్‌లతో కలిసి కొత్త పేటలోని బాలిక పాఠశాల వద్దకు కారులో వెళ్లి ఆమెను తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించినట్లు ఫిర్యా దు అందింది. ఇన్‌స్టాగ్రామ్ పరిచయాన్ని ఆసరాగా చేసుకుని బాలికను మాయమాటలతో నమ్మించినట్లు పోలీసుల విచార ణలో వెల్లడైంది.ఈ కేసులో చైత న్యపురి పోలీసులు దర్యాప్తు చేపట్టి సంఘటనా స్థలాన్ని పరిశీ లించి, సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేశారు. బాలిక జనన ధ్రువీకరణ పత్రం ద్వారా ఆమె మైనర్ అని నిర్ధారించారు.బాధితు రాలి వాంగ్మూలాన్ని మెజిస్ట్రేట్ ఎదుట నమోదు చేయించారు. 2023 ఏప్రిల్ 7న నిందితులను అరెస్టు చేసి, దర్యాప్తు పూర్తయిన అనంతరం న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్‌లోని రేప్, పోక్సో కేసుల త్వరిత విచారణ ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ న్యాయమూర్తి పద్మావతి ముగ్గురు నిందితులను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేశారు. ఈ కేసులో దర్యాప్తు అధికారి సబ్‌ఇన్‌స్పెక్టర్ జి. రవి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పి.సత్యనారా యణ, కృష్ణ ప్రసన్న కృషిని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ అభినందించారు.

చిట్యాల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం.

ఇద్దరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు





చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల సమీపంలోని ఐడియల్ కంపెనీ వద్ద గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు, ఆటో, లారీ ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్‌తో పాటు మరో ప్రయాణికుడు మృతి చెందగా, ఇంకొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం సుమారు 7.15 గంటల సమయంలో రామన్నపేట నుంచి ఇద్దరు ప్రయాణికులతో చిట్యాల వైపు వస్తున్న ప్యాసింజర్ ఆటో (ఏపీ 24 డబల్యు 8731) ఐడియల్ కంపెనీ సమీపంలోని మూలమలుపు వద్దకు చేరుకుంది. అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న కారు (ఏపీ 28 డీఎస్ 4135) డ్రైవర్ అతివేగంగా ఆటోను ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఆటో ముందు భాగాన్ని ఢీకొట్టాడు. దీంతో అదుపుతప్పిన ఆటోను ఎదురుగా చిట్యాల నుంచి భువనగిరి వైపు వస్తున్న లారీ (టి ఎన్52 ఏ ఏ 8515) బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ ఏనుగు శ్రీశైలం తీవ్ర గాయాలతో సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న గుండెబోయిన మహేష్, మోటే గణేష్ తీవ్రంగా గాయపడ్డారు. గుండెబోయిన మహేష్‌ను 108 అంబులెన్స్‌లో నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మోటే గణేష్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని సాయి సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుడు ఏనుగు శ్రీశైలం తండ్రి ఏనుగు నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిట్యాల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు చిట్యాల ఎస్ఐ బి. వెంకటరెడ్డి వివరాలు వెల్లడించారు.



దేశ సమగ్రత, సమైక్యత కోసం ఇందిరాగాంధీ ఎనలేని కృషి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయం వద్ద నాదర్‌గుల్ డివిజన్ 57 అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని, పేద ప్రజల సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు నేటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిష్ కార్పొరేషన్ వైస్ ప్రెసిడెంట్ బంగారు బాబు, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పుట్ట గళ్ల జగన్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, బాలాపూర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్వత రవికాంత్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, రామిడి కృష్ణారెడ్డి, గట్టు బాలకృష్ణ, దిండు శ్రీనివాస్ గౌడ్, గుర్ల శ్రీనివాస్, అరుణ్ రెడ్డి, రామిడి దిలీప్ రెడ్డి, వంశీ, పుట్ట గళ్ల భాస్కర్, గుర్రం లక్ష్మీ నర్సమ్మ, సంతోష్, బొండాల వంశీ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'సైబరాబాద్ మూవ్స్ 2026' పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి.

క్రైమ్ మిర్రర్ సైబరాబాద్ : సైబరాబాద్ లోని టి-హబ్ వేదికగా ఈ నెల 26, 27, 28 తేదీల్లో జరగనున్న మూడు రోజుల అర్బన్ మొబిలిటీ సమ్మిట్ 'సైబరాబాద్ మూవ్స్ 2026' అధికారిక పోస్టర్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. "కమ్, మేక్ యువర్ మూవ్!" అనే నినాదంతో సురక్షితమైన, స్థిరమైన రవాణా భవిష్యత్తును నిర్మించడానికి పౌరులు, నిపుణులు, విద్యార్థులు ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, సిఎంసీ కమిషనర్ డాక్టర్ జి. సృజన, ఎస్ సీ ఎస్ సీ ప్రతినిధులు పాల్గొన్నారు. సైబరాబాద్ పోలీస్, సిఎంసీ , ఎస్ సీ ఎస్ సీ , డబల్యూ ఆర్ ఐ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో 74 కీలక జంక్షన్ల అభివృద్ధి, 400కు పైగా విద్యాసంస్థల 3.5 లక్షల మంది విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

